పల్లవి: కురిసింది వాన నా గుండెలోన నీ చూపులే జల్లుగా (2)

ముసిరే మేఘాలు కొసరు రాగాలు

కురిసింది వాన నా గుండెలోన నీ చూపులే జల్లుగా

చరణం: అల్లరి చేసే ఆశలు నాలో పల్లవి పాడేను

తొలకరి వయసు గడసరి మనసు నీ జత కోరేను

అల్లరి చేసే ఆశలు నాలో పల్లవి పాడేను

చలిగాలి వీచే గిలిగింత తోచే

iiకురిసింది వాన నా గుండెలోన నీ చూపులే జల్లుగాii

చరణం: ఉరకలు వేసే ఊహలు నాలో గుసగుసలాడేను

కథలను తెలిపే కాటుక కనులు కైపులు రేపేను

ఉరకలు వేసే ఊహలు నాలో గుసగుసలాడేను

బిగువు ఇంకేలా దరికి రావేలా

కురిసింది వాన నా గుండెలోన నీ చూపులే జల్లుగా

ముసిరే మేఘాలు కొసరు రాగాలు

కురిసింది వాన నా గుండెలోన నీ చూపులే జల్లుగా

www.telugulyrics.org



Contributed By: Prabhudas Musalikuppa